


# తపన

అలసటను దరిచేరనీయక
అందుకోవాల్సిన గమ్యాలను ఆదమరవ్వనీయక
నిరంతరం నిన్ను క్రియాశీలకంగా
మార్చే ఆ ఇంధనమే తపన.

పూర్ణ విరామాన్ని అనంత దూరాలకి తరిమేసి,
అర్ధవిరామంతో అప్పుడప్పుడు ఆగుతూ,
లక్ష్యం చేరేవరకు నేల మీద పాదాన్ని నిలబడని ఇవ్వక,
ముందుకు నెట్టే అదృశ్య ప్రేరకమే కదా తపన.

ప్రతి ఓటమిని గెలుపుకి రహదారిగా
ప్రతికష్టాన్ని సుఖానికి పునాదిగా
నిరుత్సాహాన్ని ఉత్సాహానికి ఊపిరిగా
మనిషిని మందలిస్తూ ముందుకు నెట్టే ఆయుధమే తపన కదా!

గెలుపు రథాలను గమ్యం వైపు నడపడానికి,
ఆశల రెక్కలకు విజయ సూత్రాలు ఎన్నో నేర్పించి,
జీవన రణరంగంలోనికి నిన్ను ఆయుధం లేని సైనికుడిగా
నడిపించడానికి ఆత్మవిశ్వాసం కవచాలుగా
ఎదురయ్యే సవాళ్ళను విజయకేతనాలుగా మార్చుకోవాలని తపన.

సుదూర గమ్యాలను దగ్గరకు చేర్చుకొని
ఆలింగనం చేసుకోవాలనే ఆత్రం తపన.

అబ్దుల్ కలాం చెప్పిన తీరుగా ఆశకి
అగ్ని రెక్కలను తగిలించేదే తపన.

పార్లపల్లి నాగేశ్వరమ్మ